ఘనంగా మహిళా దినోత్సవం

నడిగూడెం : మండల పరిధిలోని కరివిరాల మోడల్ స్కూల్, సిరిపురం ప్రాథమిక పాఠశాల –2 లో శుక్రవారం మహిళా దినోత్సవాన్ని ముందస్తుగా ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ యం.సాయి ఈశ్వరితో పాటు, మహిళా ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో వీరశేఖర్, సిరిపురం ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు బుర్రి శ్రీనివాసరావు, ఉపాధ్యాయులు కె.సుజాత, వి.జ్యోతి, అమ్మ ఆదర్శ కమిటీ చైర్మన్ మొక్క నాగలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.


కరివిరాల మోడల్ స్కూల్‌లో మహిళా టీచర్లను సన్మానిస్తున్న తోటి ఉపాధ్యాయులు

అన్నిరంగాల్లో మహిళలది కీలక పాత్ర

చిలుకూరు : అన్ని రంగాల్లో మహిళలు కీలక పాత్ర పోషిస్తున్నారని ఎంఈఓ గురవయ్య అన్నారు. శుక్రవారం చిలుకూరు మండలంలోని బేతవోలు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళా ఉపాధ్యాయురాలు కల్ప న, సీఆర్పీ విజయనిర్మల, బోధనేతర సిబ్బంది రాజ్యంను శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఇన్‌చార్జ్ ప్రధానోపాధ్యాయుడు చందా శ్రీని వాస్‌రావు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.


బేతవోలు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో..

క్లుప్తంగా

ధాత్రి రత్నా సేవా అవార్డులు ప్రదానం


అవార్డులు అందుకుంటున్న అన్నెం శిరీషాకొండారెడ్డి, చీకూరి లీలావతి

హుజూర్‌నగర్‌రూరల్ : మండలంలోని వేపల సింగారం మాజీ సర్పంచ్ అన్నెం శిరీషాకొండా రెడ్డికి, గోపాలపురం గ్రామానికి చెందిన విన్నపం ఒక పోరాటం స్వచ్ఛంద సంస్థ అధ్యక్షురాలు చీకూరి లీలావతికి ధాత్రి రత్నా సేవా అవార్డులు లభించాయి. ఇరువురు చేపడుతున్న సేవా కార్యక్రమాలను గుర్తించిన ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ శుక్రవారం హైదరాబాద్‌లోని కోఠి సరస్వత పరిషత్ ఆడిటోరియంలో నిర్వహించిన అంతర్జాతీయ మహిళా దినోత్సవంలో ముఖ్య అతిథి ప్రీతి పాండ్య, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ వైస్ చైర్ పర్సన్ కె.విజయకుమారి చేతుల మీదుగా అవార్డులు అందజేశారు. ఈ సందర్భంగా దైవజ్ఞశర్మ అన్నెం శిరీషను అభినందించారు. కాగా, అన్నెం శిరీష.. కరోనా సమయంలో పేద ప్రజలకు అన్నదానం, నిత్యావసర సరుకులు అందజేశారు. రెండు వాటర్ ట్యాంకులతో గ్రామంలో నీటి సరఫరా, విద్యార్థులకు సైకిళ్ల పంపిణీ, వైద్య శిబిరాలు, అంబులెన్స్ సౌకర్యం మరెన్నో సేవా కార్యక్రమాలు చేపడుతున్నారు. లీలావతి కూడా స్వచ్ఛంద సంస్థ ద్వారా సామాజిక సేవ చేయడంతో పాటు మహిళల సమస్యల పరిష్కారానికి పోరాడుతున్నారు.

కోదాడలో నేటి నుంచి మోస్ట్ సీనియర్ కబడ్డీ పోటీలు

కోదాడ: రెండు తెలుగు రాష్ట్రాలకు చెందిన 45–60 సంవత్సరాల మోస్ట్ సీనియర్ కబడ్డీ క్రీడాకారులకు శని, ఆదివారాల్లో ఖాజాబాయ్ చాలెంజర్ ట్రోఫీ పోటీలు నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు మోర్తాల నాగిరెడ్డి తెలిపారు. శుక్రవారం కోదాడలో పోటీలకు సంబంధించిన వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరించి మాట్లాడారు. కోదాడ బాలుర పాఠశాల ఆవరణలో ఈ పోటీలు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు.

ఉపాధి హామీలో అవకతవకలపై విచారణ

మేళ్లచెరువు : మండల కేంద్రంలో ఉపాధి హామీ పథకం మేట్ అవకతవకలకు పాల్పడ్డాడని, కూలీలకు రావాల్సిన నగదును తాను డ్రా చేసుకున్నాడని ఆరోపిస్తూ గతంలో గ్రామస్తులు కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. దీంతో శుక్రవారం జిల్లా గ్రామీణాభివృద్ధి అసిస్టెంట్ ప్రాజెక్టు డైరెక్టర్ శిరీష విచారణ జరిపారు. స్థానిక మండల ప రిషత్ కార్యాలయంలో ఉపాధి హామీ సిబ్బందితో మాట్లాడి వివరాలు సేకరించారు. ఆమె వెంట ఏపీఓ శైలజ, ఉపాధి హామీ సిబ్బంది ఉన్నారు.

క్రీడా దుస్తులు అందజేత

కోదాడ : కోదాడ పట్టణానికి చెందిన వాలీబాల్ క్రీడాకారుడు తురక సాయిరాజ్, కబడ్డీలో రాణిస్తున్న సతీష్, పవిత్రకు దాత చింతకుంట్ల లక్ష్మీనారాయణరెడ్డి అందించిన రూ.5 వేల విలువ గల క్రీడా దుస్తులను శుక్రవారం బాలుర పాఠశాల ఆవరణలో సీనియర్ క్రీడాకారులు అందించారు. చెరుకు అశోక్, ఎస్‌కె.బాగ్దాద్ మారుతి శ్రీనివాస్, జూలూరి వీరభద్రం తదితరుల పాల్గొన్నారు.

120 మందికి కంటి వైద్య పరీక్షలు

గరిడేపల్లి : మండలంలోని కల్మలచెరువు గ్రామంలో శుక్రవారం కుక్కనూరి శంకరయ్య–జానకమ్మ జ్ఞాపకార్థం, కల్మలచెరువు గ్రామ అభివృద్ధి కమిటీ సహకారంతో సూర్యాపేట లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో కంటి వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా 120 మందికి వైద్య పరీక్షలు చేసి అవసరమైన వారికి కళ్లద్దాలు అందజేశారు. 30 మందిని కంటి ఆపరేషన్ కోసం సూర్యాపేటకు తీసుకెళ్లారు. కార్యక్రమంలో లయన్స్ క్లబ్ వైద్య సిబ్బంది, కల్మలచెరువు మాజీ సర్పంచ్ కుక్కనూరు అంజయ్య, మాజీ వైస్ ఎంపీపీ గుత్తికొండ ప్రమీల వెంకటరమణారెడ్డి, మాజీ సర్పంచ్‌లు మంగ్తానాయక్, సైదిరెడ్డి, గ్రామస్తులు గోవర్ధన్, నాగశేఖర్, శ్రీను, అనంత కోటయ్య పాల్గొన్నారు.

పరీక్ష సామగ్రి పంపిణీ

మునగాల : మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు శుక్రవారం యూత్ కాంగ్రెస్ పార్టీ మండల నాయకుడు షేక్ పాషా ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కొప్పుల జైపాల్‌రెడ్డి చేతుల మీదుగా పరీక్ష ప్యాడ్లు, పెన్నులు అందజేశారు. ఈ సందర్భంగా కొప్పుల జైపాల్‌రెడ్డి, కోదాడ మార్కెట్ కమిటీ డైరెక్టర్ కాసర్ల కోటేశ్వరరావులు పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు తక్కెళ్లపాటి సాయి, పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

మహిళలు ఆత్మస్థైర్యంతో ముందుకెళ్లాలి

హుజూర్‌నగర్ : మహిళలు ఆత్మస్థైర్యంతో ముందుకెళ్లాలని డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ రామారావు అన్నారు. శుక్రవారం హుజూర్‌నగర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఉమెన్ ఎంపవర్‌మెంట్, ఇంటర్నల్ క్వాలిటీ అస్యూరెన్స్ సెల్ (ఐక్యూఏసీ), నేషనల్ సర్వీస్ స్కీమ్ (ఎన్‌ఎస్‌ఎస్) ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. కళాశాల విద్యార్థినులకు సమాజంలో స్త్రీ పాత్ర అనే అంశంపై వ్యాసరచన, కళాశాల ప్రాంగణంలో రంగోలి పోటీలు నిర్వహించారు. కళాశాల ఉమెన్ ఎంపవర్మెంట్ కన్వీనర్ సునంద, ఐక్యూఏసీ కోఆర్డినేటర్ ప్రియాంక, తెలుగు అధ్యాపకురాలు ఎ.స్వాతి, ఎన్‌ఎస్‌ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ బాలరాజు, అధ్యాపకులు డాక్టర్ నగేష్, బి.శ్రీనివాస్, వెంకటేశ్వర్లు లక్ష్మీనా రాయణ, పి.శ్రీనివాస్, నిఖిల్, శ్రీకాంత్, మట్టయ్య, అధ్యాపకేతర బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

నేరేడుచర్లలో..

నేరేడుచర్ల : పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం అంతర్జాతీయ మహిళా దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళా ఉపాధ్యాయులు అన్నపూర్ణ, మాధవి, నాగమణి, అఫ్రూన్, భానుమతితో పాటు సిబ్బంది విజయలక్ష్మి, సరస్వతిని పాఠశాల ప్రధానోపాధ్యాయులు బట్టు మధు ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు. ఉపాధ్యాయులు వీరబాబు, సైదులు, రషీద్‌ఖాన్, జానకిరాములు, శౌరీ, వెంకటేశ్వర్‌రావు, నర్సింహారావు, జానయ్య, వెంకట్‌రెడ్డి, బికోజి, రామ్మూర్తి, బాలు, యాదగిరి, శ్రీనివాస్‌రావు, లాల్ సాహెబ్, వెంకటేశ్వర్లు తదితరులు ఉన్నారు.


నేరేడుచర్లలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మహిళా ఉపాధ్యాయులకు సన్మానం

మునగాలలో..

మునగాల : మండల కేంద్రంలోని సాయిగాయత్రి విద్యానిలయంలో శుక్రవారం మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల చైర్మన్ అర్వపల్లి ఉషారాణిని, మహిళా ఉపాధ్యాయులను పాఠశాల యాజమాన్యం శాలువాలతో సత్కరించారు. ప్రిన్సిపాల్ అర్వపల్లి శంకర్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.


హుజూర్‌నగర్ : ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ముగ్గుల పోటీల్లో పాల్గొన్న విద్యార్థులు

నాటక రంగంలో రాణిస్తూ..

- పౌరాణిక, సాంఘిక నాటకాల్లో భిన్నమైన పాత్రలు పోషిస్తున్న వీరమణి
- సంగీతంలోనూ ఆమెకు గుర్తింపు
- అనేక అవార్డులు, బహుమతులు సొంతం చేసుకున్న కళాకారిణి

మేళ్లచెరువు : సంగీతం, నాటక రంగంలో రాణిస్తోంది మేళ్లచెరువు మండల కేంద్రానికి చెందిన సాదా వీరమణి. సంగీతంపై తనకు ఉన్న మక్కువతో కర్ణాటక సంగీతంలో శిక్షణ పొంది గత పదేళ్లుగా సంగీత కచేరీల్లో పాల్గొంటూ భక్తి కీర్తనలు ఆలపిస్తోంది. దీంతో ఇప్పటికే ఆమె అనేక అవార్డులు, ప్రశంసాపత్రాలు అందుకుంది. తిరుపతిలోని శ్రీవేంకటేశ్వర సంగీత, నృత్య కళాశాలలో సంగీత, గాత్ర విభాగంలో భక్తి కీర్తనలపై శిక్షణ కూడా పొందారు ఆమె. తిరుపతిలో కచేరీల్లో ప్రదర్శనలు ఇవ్వడంతో పాటు అన్నమయ్య, త్యాగరాజు, ముత్తుస్వామి దీక్షతులు, పురందరదాసు, భక్తి కీర్తనలు నేర్చుకొని ఇప్పటివరకు 350కి పైగా గాత్ర కచేరీల్లో ప్రదర్శనలిచ్చారు. సాంస్కృతిక కళాసమితితో పాటు వివిధ నాట్య కళామండళ్ల ఆధ్వర్యంలో 50కి పైగా పౌరాణిక, సాంఘిక నాటకాల్లో భిన్నమైన పాత్రలు పోషిస్తూ రంగస్థల ప్రముఖుల నుంచి ప్రశంసలందుకున్నారు.


బాలనాగమ్మ వేషధారణలో వీరమణి

పౌరాణిక నాటకాల్లో కైక, సీత, పల్నాటి నాగమ్మ, సూర్పణక, చిత్రలేక పాత్రల్లో ఉత్తమ నటిగా గుర్తింపు తెచ్చుకున్నారు. అలాగే సొంతగా వీరమణి నాట్యకళామండలి అనే బ్యానర్‌ను ఏర్పాటు చేసి అనేక మందిని కళాకారులుగా తయారు చేస్తోంది. కళాకారులను ప్రోత్సహిస్తూ ఇప్పటివరకు 4 షార్ట్ ఫిల్మ్‌లు చేసినట్లు ఆమె తెలిపారు. కళ, నటన రంగలో, భక్తి గీతాల ఆలపనలో అనేక బహుమతులు అందుకుంటూ తన ప్రత్యేకతను చాటుకుంటుంది.

తెలుగు యూనివర్సిటీలో సతీష్ బృందం ప్రదర్శన

గరిడేపల్లి : పొట్టి శ్రీరాములు తెలుగు యూనివర్సిటీలో శుక్రవారం రాష్ట్ర ప్రభుత్వ మహిళా పెన్షనర్ల ఫోరం ఆధ్వర్యంలో నిర్వహించిన అంతర్జాతీయ మహిళా దినోత్సవంలో గరిడేపల్లి మండల కేంద్రానికి చెందిన సతీష్ మహిళా డప్పు బృందం ప్రదర్శన నిర్వహించింది. డప్పు కళాకారులు డప్పుల దరువులు, విన్యాసాలతో అందరినీ ఆకట్టుకున్నారు. ఈ సందర్భంగా డప్పు కళా బృందం సభ్యులను ఫోరం అధ్యక్షుడు ఉమాదేవి, తెలంగాణ రాష్ట్ర మహిళా కార్పొరేషన్ చైర్మన్ నేరెళ్ల శారద, తెలంగాణ సాంస్కృతిక సారథి చైర్మన్ జీవీ వెన్నెల గద్దర్ అభినందించారు. తమకు ఈ అవకాశం కల్పించిన తెలంగాణ రాష్ట్ర భాషా సాంస్కృతిక శాఖ డైరెక్టర్ మామిడి హరికృష్ణకు బృందం సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో బృందం సభ్యులు అమరవరపు సతీష్, కల్పన, స్వరూప, నాగమణి, సుజాత, సంధ్య, అనురాధ, వీరమ్మ, ధనమ్మ, వీరబాబు, శోభన్, సంధ్య, రమణ, వెంకటమ్మ, గంగ, చంద్రకళ, సంజయ్, జంపన్న తదితరులు పాల్గొన్నారు.


వేడుకలో పాల్గొన్న సతీష్ డప్పు కళా బృందం సభ్యులు

టీబీ రహిత భారత్ ప్రతిఒక్కరి బాధ్యత

పాలకవీడు: టీబీ రహిత భారత్ ప్రతిఒక్కరి బాధ్యత అని డీఎంహెచ్ఓ కోటాచలం అన్నారు. శుక్రవారం మండలంలోని మిగడంపహాడ్‌తండాలో ఏర్పాటు చేసిన వైద్య శిబిరాన్ని ఆయన పరిశీలించి మాట్లాడారు. క్షయ వ్యాధి లక్షణాలు, చికిత్స, తీసుకోవాల్సిన జాగ్రత్తలపై సూచనలు చేశారు. వ్యాధి నిర్ధారణ పరీక్షలు నిర్వహించి వివరాలు నమోదు చేయాలని వైద్య ఆరోగ్య సిబ్బందికి తెలిపారు. ఆస్పత్రులు, పల్లె దవాఖానాల్లో వైద్యులు, సిబ్బంది అందుబాటులో ఉండాలన్నారు. సమస్య తీవ్రతను బట్టి జిల్లాస్థాయి ఆస్పత్రులకు తరలించాలని సూచించారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ భూక్యా గోపాల్, మండల వైద్యాధికారిణి నాగిణి, సీహెచ్ఓ శ్రీనివాస్, సూపర్‌వైజర్లు, ల్యాబ్ టెక్నీషియన్స్, ఎంఎల్‌హెచ్‌పీలు, ఏఎన్ఎంలు, ఆశావర్కర్లు తదితరులు పాల్గొన్నారు.


మిగడంపహాడ్‌తండాలో వైద్య శిబిరాన్ని పరిశీలిస్తున్న డీఎంహెచ్ఓ కోటాచలం

సంక్షిప్త సమాచారం

నూతన బ్రిడ్జి నిర్మించాలి

మునగాల: మండలంలోని కొక్కిరేణి –తిమ్మారెడ్డి గూడెం గ్రామాల మధ్య మొండికుంట సమీపంలో ఉన్న శిథిలావస్థకు చేరిన బ్రిడ్జిని తొలగించి నూతన బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలని సీపీఎం మండల కమిటీ సభ్యుడు నందిగామ సైదులు శుక్రవారం ప్రకటనలో కోరారు. దారిని బీటీరోడ్డుగా మార్చిన ఆర్‌అండ్‌బీ అధికారులు బిడ్జి నిర్మాణం చేపట్టలేదని తెలిపారు.

నారాయణస్వామి మృతి తీరని లోటు

మఠంపల్లి : మండలంలోని మట్టపల్లి క్షేత్రంలో గల శ్రీకృష్ణదేవరాయ మున్నూరుకాపు అన్నదాన సత్రం గౌరవ అధ్యక్షుడు బజ్జూరు నారాయణస్వామి అకాల మృతి మున్నూరు కాపులకు తీరని లోటని మాజీ ఎంపీపీ పాలేటి రామారావు అన్నారు. శుక్రవారం స్థానికంగా నారాయణస్వామి కుటుంబ సభ్యులను ఆయన పరామర్శించారు. నారాయణస్వామి చిత్రపటం వద్ద నివాళులర్పించారు. సత్రకమిటీ మాజీ కోశాధికారి ఆకుల రాము, రామయ్య, అచ్యుతరావు, కాశయ్య, కొండలు తదితరులు పాల్గొన్నారు.

యూత్ కాంగ్రెస్ గ్రామ కమిటీ ఎన్నిక

నడిగూడెం : మండలంలోని శ్రీరంగాపురంలో శుక్రవారం యూత్ కాంగ్రెస్ నాయకుల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా యూత్ కాంగ్రెస్ గ్రామ నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా లంజపల్లి రాజు, ఉపాధ్యక్షుడిగా అమరగాని శశి, ప్రధాన కార్యదర్శిగా మొక్క పరమేష్, ప్రచార కార్యదర్శిగా రెడ్డిపల్లి సురేష్, కోశాధికారిగా గంటి పంగు ఉదయ్ కిరణ్, మరో పది మందిని కార్యవర్గ సభ్యులుగా ఎన్నుకున్నారు. యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు గుండు మహీందర్, పార్టీ గ్రామ అధ్యక్షుడు గోపాలదాసు గోవింద్ పాల్గొన్నారు.

ఆత్మరక్షణకు కరాటే నేర్చుకోవాలి

హుజూర్‌నగర్‌రూరల్ : ఆత్మ రక్షణ కోసం బాలికలు కరాటే నేర్చుకోవాలని హెచ్‌ఎం పెనుగొండ శ్రీనివాస్ అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని శుక్రవారం మండలంలోని లింగగిరి ఉన్నత పాఠశాలలో కరాటే మాస్టర్ బేతం రామానుజంరెడ్డి ఆధ్వర్యంలో బాలికలకు కరాటే శిక్షణను ఆయన ప్రారంభించి మాట్లాడారు. ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

మండల కేంద్రాలుగా ఏర్పాటు చేయాలి

గరిడేపల్లి : మండలంలోని కీతవారిగూడెం, గడ్డిపల్లి గ్రామాలను మండల కేంద్రాలుగా ఏర్పాటు చేసి కొత్త మండలాలను ప్రకటించాలని సీపీఐ మండల కార్యదర్శి పోకల వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. శుక్రవారం గరిడేపల్లి మండలంలోని గానుగబండ గ్రామంలో జరిగిన సీపీఐ జనరల్ బాడీ సమావేశంలో ఆయన మాట్లాడారు. కీతవారిగూడెం, గడ్డిపల్లి గ్రామాలు శరవేగంగా అభివృద్ధి చెందుతున్నాయని వాటిని మండల కేంద్రాలుగా ఏర్పాటు చేస్తే ఆయా గ్రామాలతో పాటు చుట్టుపక్కల గ్రామాలు మరింత అభివృద్ధి చెందే అవకాశం ఉంటుందన్నారు. సీపీఐ మండల కార్యవర్గ సభ్యులు కడియాల అప్పయ్య, కుందూరు వెంకటరెడ్డి, అంబటి వెంకటరెడ్డి, తాళ్ల తిరపయ్య, గోధుమల వెంకటేశ్వర్లు, ఈశ్వరచారి, అచ్చయ్య, ఆంజనేయులు పాల్గొన్నారు.

కార్పొరేట్ సెలూన్లతో జీవనోపాధి కోల్పోతాం

నేరేడుచర్ల : పట్టణంలో ఏర్పాటు చేసిన కార్పొరేట్ సెలూన్‌ను నిర్వహించకుండా చూడాలని కోరుతూ శుక్రవారం నాయీబ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో మండల డిప్యూటీ తహసీల్దార్ మౌనికకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆ సంఘం మండల అధ్యక్షుడు ఎం. వాసు మాట్లాడుతూ.. గత 30 ఏళ్లుగా ఇదే వృత్తిని నమ్ముకొని జీవనం కొనసాగిస్తున్నామని, కార్పొరేట్ సెలూన్‌లతో తమ కుటుంబాలు జీవనోపాధిని కోల్పోతాయని అన్నారు. వినతి పత్రం అందజేసిన వారిలో ఆ సంఘం నాయకులు సత్యనారాయణ, రాచమళ్ల కృష్ణ, వీరస్వామి, నాగయ్య, శ్రీను, లక్ష్మణ్, వెంకటేశ్వర్లు ఉన్నారు.

ఎస్‌ఎల్‌బీసీ ప్రమాద ఘటనపై విచారణ జరపాలి

గరిడేపల్లి : ఎస్‌ఎల్‌బీసీ టన్నెల్‌లో జరిగిన ప్రమాదంపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులను కఠినంగా శిక్షించాలని భవన నిర్మాణ కార్మిక సంఘం (సీఐటీయూ అనుబంధ సంఘం) పట్టణ అధ్యక్షుడు జంజనం కోటేశ్వరరావు డిమాండ్ చేశారు. ఈమేరకు శుక్రవారం భవన నిర్మాణ కార్మిక సంఘం ఆధ్వర్యంలో గరిడేపల్లి తహసీల్దార్ కవితకు వినతిపత్రం అందజేశారు. ఆయన మాట్లాడుతూ.. చనిపోయిన కార్మికుల కుటుంబాలకు కోటి రూపాయల పరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. భవన నిర్మాణ కార్మిక సంఘం మండల ప్రధాన కార్యదర్శి ఎన్.నరహరి, ఉపాధ్యక్షుడు వెంకన్న, ఎస్‌కె సైదా, హుస్సేన్, వెంకన్న, నాగరాజు పాల్గొన్నారు.

స్వామినాథన్ సిఫార్సులు అమలు చేయాలి

నేరేడుచర్ల : స్వామినాథన్ కమిషన్ ఇచ్చిన సిఫార్సులను అమలు చేయాలని ఏఐకేఎస్ జాతీయ కార్యవర్గ సభ్యుడు కొప్పోజు సూర్యనారాయణ, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు కంబాల శ్రీనివాస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం నేరేడుచర్ల మండలంలోని బొడలదిన్న గ్రామంలో నాయకుడు కత్తి శ్రీనివాస్‌రెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశంలో వారు మాట్లాడారు. హుజూర్‌నగర్‌లో ఈనెల 15వ తేదీన నిర్వహించబోయే రైతు సంఘం జిల్లా మహాసభలను విజయవంతం చేయాలని కోరారు. వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి ధనుంజయనాయుడు, కోటికోల వెంకన్న, తిప్పన రాంరెడ్డి, యల్లబోయిన వెంకన్న, దామరచర్ల సైదులు, సిరసనగండ్ల శ్రీను తదితరులు ఉన్నారు.

వేతనాలు చెల్లించాలని పంచాయతీ కార్మికుల వినతి

గరిడేపల్లి : పెండింగ్ వేతనాలు చెల్లించాలని పంచాయతీ కార్మికులు శుక్రవారం గరిడేపల్లి మండల పరిషత్ కార్యాలయం ఎదుట సీఐటీయూ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. అనంతరం పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని ఎంపీడీఓ సరోజకు అందజేశారు. సీపీఎం మండల కార్యదర్శి షేక్ యాకూబ్, పిట్ట సైదులు, మరియమ్మ, వెంకటరెడ్డి, దామోదర్, రాజు, చారి, సిద్ధయ్య, కత్తి పరశురాం, వెంకటరత్నం, శ్రీను, ముత్తయ్య, తదితరులు పాల్గొన్నారు.

హామీలు అమలు చేయాలి

హుజూర్‌నగర్‌రూరల్ : ప్రభుత్వం గ్రామ పంచాయతీ కార్మికులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు పోషనబోయిన హుస్సేన్ కోరారు. ఈమేరకు శుక్రవారం స్థానిక ఎంపీడీవోకు కార్మికులతో కలిసి వినతి పత్రాన్ని అందజేశారు. నాయకులు అసాన్‌మియా, వెంకటరెడ్డి, కొండలు, శ్రీను, నవీన్, అంజయ్య, గౌస్, సత్తయ్య, నాగేశ్వరరావు, గోపులు, వెంకటేశ్వర్లు, రత్నం తదితరులు పాల్గొన్నారు.

కార్మికులను రెగ్యులరైజ్ చేయాలి

మఠంపల్లి : తమ సర్వీసులను రెగ్యులరైజ్ చేయాలని, పెండింగ్ వేతనాలను వెంటనే చెల్లించాలని పంచాయతీ కార్మికులు శుక్రవారం మఠంపల్లి ఎంపీడీఓ కార్యాలయం ఎదుట మండల పంచాయతీ వర్కర్స్ యూనియన్ (సీఐటీయూ అనుబంధ సంఘం) ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. అనంతరం పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రం ఎంపీడీఓకు అందజేశారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యుడు రన్‌మియా, గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి పాండునాయక్, పంచాయతీ వర్కర్స్ యూనియన్ మండల అధ్యక్షుడు సైదానాయక్, వీరస్వామి, రవి, అంజయ్య, మైసయ్య, గురువారెడ్డి, కోటేశ్వరి, సంతోషి, దేవదానం తదితరులు పాల్గొన్నారు.



మేళ్లచెరువు : ఎంపీడీఓకు వినతిపత్రం అందజేస్తున్న సీఐటీయూ నాయకులు, కార్మికులు

మేళ్లచెరువులో..

మేళ్లచెరువు : పంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యుడు వట్టెపు సైదులు డిమాండ్ చేశారు. ఈమేరకు శుక్రవారం మేళ్లచెరువు మండల పరిషత్ కార్యాలయం ఎదుట కార్మికులతో కలిసి నిర్వహించిన ధర్నాలో ఆయన మాట్లాడారు. అనంతరం ఎంపీడీఓ అస్గర్ అలీకి వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో అశోక్, వెంకటేశ్వర్లు, నాగిరెడ్డి, కొండల్‌రావు, కుమారి, ఆనంద్, పద్మ, మరియమ్మ, సైదా, మోషతదితరులు పాల్గొన్నారు.

నడిగూడెంలో..

నడిగూడెం : పెండింగ్‌లో ఉన్న వేతనాలు మంజూరు చేయాలని గ్రామ పంచాయతీ వర్కర్ల సంఘం మండల అధ్యక్షుడు చిమట నాగరాజు ప్రభుత్వాన్ని కోరారు. శుక్రవారం నడిగూడెం మండల పరిషత్ కార్యాలయం ఎదుట నిర్వహించిన నిరసన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. అనంతరం ఎంపీడీఓ దాసరి సంజీవయ్యకు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల పంచాయతీ వర్కర్లు పాల్గొన్నారు.

సైబర్ నేరాలపై విద్యార్థులకు అవగాహన

నడిగూడెం : సైబర్ నేరాలు, డ్రగ్స్‌పై ప్రతి ఒక్కరికీ అవగాహన ఉండాలని మునగాల సీఐ రామకృష్ణారెడ్డి అన్నారు. శుక్రవారం నడిగూడెంలోని సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాలలో సైబర్ నేరాలు, మత్తు పదార్థాలపై నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. గుర్తు తెలియని వ్యక్తులు ఫోన్ చేసి ఓటీపీలు, బ్యాంకు ఖాతా వివరాలు, పిన్ నంబర్లు అడిగితే చెప్పవద్దన్నారు. అనంతరం పోలీస్ కళాకారులు ఆట, పాటలతో విద్యార్థులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో స్థానిక ఎస్ఐ జి.అజయ్‌కుమార్, ప్రిన్సిపాల్ వెంకటేశ్వర్లు, ఏఎస్ఐ జగన్నాథం, పోలీసు సిబ్బంది లావణ్య, సాయి చందన, ఉపేందర్, సురేష్, కళాబృందం ఇన్‌చార్జి యల్లయ్య, గోపయ్య, నాగార్జున్, గురులింగం, కృష్ణచారి, విద్యార్థులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న సీఐ రామకృష్ణారెడ్డి

అర్హులందరికీ ఇందిరమ్మ ఇళ్లు


గుడిబండలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి ముగ్గు పోస్తున్న అధికారులు, నాయకులు

కోదాడరూరల్ : ప్రభుత్వం అర్హులందరికీ ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తుందని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు తూమాటి వరప్రసాద్‌రెడ్డి అన్నారు. ఇందిరమ్మ ఇళ్ల పథకంలో భాగంగా పైలెట్ ప్రాజెక్ట్ గ్రామంగా ఎంపికైన కోదాడ మండలంలోని గుడిబండలో పలువురి లబ్ధిదారుల ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి శుక్రవారం ఆయన ముగ్గు పోసి శంకుస్థాపన చేశారు. ఆర్డీఓ సూర్యనారాయణ, ఎంపీడీఓ వి.వి.రాంచందర్‌రావు, తహసీల్దార్ వాజిద్‌అలీ, హౌసింగ్ ఏఈ మూర్తి, పీఏసీఎస్ చైర్మన్ ఓ.శ్రీనివాసరెడ్డి, తూమాటి నాగిరెడ్డి, ఇర్ల నర్సింహారెడ్డి, ఎరగాని లక్ష్మయ్య, కుక్కడపు నాగరాజు, ఎండీ.రఫి, సైదులు, పులి రాజారావు, హసన్‌అలీ ఉన్నారు.

మట్టపల్లిలో కృష్ణానదికి హారతి

మఠంపల్లి : మట్టపల్లి శ్రీలక్ష్మీనరసింహస్వామి క్షేత్రంలో జీవనదిగా ప్రవహిస్తున్న పవిత్రకృష్ణానదికి శుక్రవారం అర్చకులు, భక్తులు హారతి కార్యక్రమాన్ని వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీస్వామి అమ్మవార్లను పల్లకీలో ప్రహ్లాద ఘాట్‌కు మంగళ వాయిద్యాలతో తరలించి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం నదీమతల్లికి హారతి ఇచ్చారు. ఉదయం స్వామివారి నిత్యకల్యాణాన్ని నిర్వహించారు. అనంతరం స్వామివారిని గరుడవాహనంపై తిరుమాడ విధుల్లో ఊరేగించారు. కార్యక్రమంలో ఆలయ అనువంశిక ధర్మకర్తలు చెన్నూరు విజయ్‌కుమార్, మట్టపల్లిరావు, మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి పీఆర్ఓ కిష్టపాటి వెంకటరెడ్డి దంపతులు, ఈవో నవీన్‌కుమార్, అర్చకులు అద్దేపల్లి లక్ష్మణాచార్యులు, పద్మనాభాచార్యులు, బదరీ నారాయణాచార్యులు, ఫణిభూషణ మంగాచార్యులు, లక్ష్మీనరసింహ మూర్తి, ఆంజనేయాచార్యులు, టెంపుల్ ఇన్‌స్పెక్టర్ శేషగిరిరావు, భక్తులు పాల్గొన్నారు.


కృష్ణానదికి హారతి ఇస్తున్న అర్చకులు

జయప్రదం చేయాలి

మునగాల : ప్రజాసమస్యలపై ఈ నెల 7వ తేదీ నుంచి 28వరకు సీపీఎం ఆధ్వర్యంలో చేపడుతున్న పోరుబాట కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సీపీఎం మండల కార్యదర్శి బుర్రి శ్రీరాములు కార్యకర్తలకు పిలుపునిచ్చారు. శుక్రవారం మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో బోళ్ల కృష్ణారెడ్డి అధ్యక్షతన జరిగిన పార్టీ మండల విస్తృతస్థాయి సమావేశంలో ఆయన మాట్లాడారు. పార్టీ జిల్లా కమిటీ సభ్యులు షేక్ సైదా, బచ్చలకూరి స్వరాజ్యం చందా చంద్రయ్య, ఉపేందర్, వెంకటాద్రి, సైదులు, లింగయ్య, సతీష్, పిచ్చయ్య, గడ్డం వినోద్, గ్రామ శాఖల కార్యదర్శులు పాల్గొన్నారు.

10 నుంచి పోరుబాట

కోదాడ : ఎన్నికల సమయంలో పాలక ప్రభుత్వాలు ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని కోరుతూ ఈ నెల 10 నుంచి 26 వరకు సీపీఎం ఆధ్వర్యంలో పోరుబాట కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఆ పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు ముల్కలపల్లి రాములు తెలిపారు. శుక్రవారం కోదాడలోని పార్టీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. సమావేశంలో మేదరమెట్ల వెంకటేశ్వరరావు, జుట్టుకొండ బసవయ్య, ఎం.ముత్యాలు, రాపోలు నళిని, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

టీచర్లుగా బోధించి.. అధికారులుగా వ్యవహరించి

కోదాడ, హుజూర్‌నగర్ నియోజకవర్గాల్లోని పలు ప్రభుత్వ పాఠశాలల్లో శుక్రవారం స్వపరిపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఉపాధ్యాయులుగా మారి తోటి విద్యార్థులకు పాఠాలు బోధించారు. పలువురు బాలబాలికలు అధికారులుగా వ్యవహరించి ఆకట్టుకున్నారు. – సాక్షి నెట్‌వర్క్


మోతె : రావిపహాడ్‌లో..


నేరేడుచర్ల : పులగంబండ తండాలో..


చిలుకూరు : నారాయణపురం ప్రాథమిక పాఠశాలలో స్వపరిపాలన వేడుకలో విద్యార్థులు, ఉపాధ్యాయులు


చిలుకూరు : కొండాపురం ప్రాథమిక పాఠశాలలో..